విజేత పోలీస్ జట్టుకు మెమెంటోను అందజేస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

క్రీడలతోనే మానసిక ప్రశాంతత

ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లాలోని మీడియా, పోలీసులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌ను ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. టాస్ గెలిచిన ప్రింట్ మీడియా జట్టు బ్యాటింగ్ చేసి 12 ఓవర్లలో 10 వికెట్ల తేడాతో 49 పరుగులు తీసింది. పోలీస్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో ఒక వికెట్ తేడాతో 50 పరుగులు తీసి విజయం సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా బ్యాటింగ్ చేసి 12 ఓవర్లలో 10 వికెట్ల తేడాతో 62 పరుగులు, పోలీస్ జట్టు 11 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో 63 పరుగులు చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్తంగా, పోలీస్ జట్టు ఆడగా మొదట పోలీస్ జట్టు 12 ఓవర్లలో 78 పరుగులు, మీడియా జట్టు 40 పరుగులకే ఆల్ అవుట్ అయినట్లు పేర్కొన్నారు. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో విజయం సాధించిన పోలీస్ జట్టుకు ఎస్పీ మెమెంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు.

దేశ ప్రజలకు మార్గదర్శి.. రాజ్యాంగం

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : రాజ్యాంగం దేశ ప్రజలకు మార్గదర్శి అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. ఆదివారం పట్టణంలోని గుండ్లకుంటకాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు అనేక శక్తులు కుట్రలు చేస్తున్నాయని, ఇప్పటికే 106 సార్లు రాజ్యాంగాన్ని సవరణలు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకికతత్వాన్ని బలహీన పరిచే విధానాలను తిప్పికొట్టాలన్నారు. నేడు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో భారత రాజ్యాంగంపై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాన వక్తలుగా తప్పెట్ల స్కైలాబ్, సాదుల శ్రీనివాస్ ప్రసంగించనునున్నట్లు పేర్కొన్నారు. మహేందర్, వెంకన్న, సతీష్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

యాదగిరిస్వామికి అర్చకరత్న అవార్డు

అవార్డుతో యాదగిరిస్వామి

గార్ల, ఆగస్టు 11: సీతంపేట సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకుడు తిరునగిరి యాదగిరిస్వామి ఆదివారం అర్చక వైభవ రత్న అవార్డు అందుకున్నారు. సికింద్రాబాద్, హరిహర కళాభవన్‌లో లలిత కళా సమాఖ్య (సేవ సామాజిక సాంస్కృతిక సంస్థ) రుద్రాక్ష ఆధ్మాత్మిక పీఠం సభ్యులు అర్చక వైభవ రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. సీతంపేట సీతారామచంద్ర స్వామి ఆలయంలో చేసిన సేవకు అవార్డు వచ్చినట్లు యాదగిరి స్వామి తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : పట్టణంలో రోడ్ల అభివృద్ధికి మున్సిపల్ అధికారులు వెంటనే నిధులు కేటాయించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 16వ వార్డ్‌లో ఉన్న గిరిప్రసాద్ నగర్ కాలనీలో కూరుకు పోయిన డ్రెయినేజీలను శుభ్రం చేయించారు. ఆయన మాట్లాడుతూ కాలనీలకు సరైన డ్రెయినేజీలు లేక వర్షం నీరంతా రోడ్ల పైకి వస్తున్నాయి. రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించి నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో రావుల రాజు, వెంకన్న, ప్రకాశ్, సారయ్య పాల్గొన్నారు.

సందడిగా బోనాల పండుగ

- ముత్యాలమ్మకు నైవేద్యం చెల్లింపు
- మొక్కులు చెల్లించిన భక్తులు

మహబూబాబాద్ రూరల్/ కేసముద్రం/ డోర్నకల్/ గూడూరు/ దంతాలపల్లి/ మరిపెడ/డోర్నకల్ (కురవి), ఆగస్టు 11 : జిల్లా వ్యాప్తం గా శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ముత్యాలమ్మ బోనాల సందడి నెలకొంది. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. మహబూబాబాద్ పట్టణం పాతబజార్‌లో శిఖర్‌కాన్‌గడ్డ ముత్యాలమ్మ ఆలయం, కోర్టు సెంటర్‌లోని న్యూ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవార్లకు బోనాలు చెల్లించారు. బెల్లం పాకం, సారా, కల్లు ఆరబోశారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని పూజలు చేశారు.

కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్, కల్వల, నారాయణపురం, పెనుగొండ గ్రామాల్లో మహిళలు బోనాలు, పసుపు, కుంకుమ, చీరలతో ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. యాటలు, కోళ్లు కోసి మొక్కులు చెల్లించుకున్నారు.

డోర్నకల్ పట్టణంలోని యాదవ్‌నగర్ మహిళలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. బోనాలు నెత్తిన ఎత్తుకుని, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి, నైవేద్యంగా సమర్పించారు.

గూడూరు మండలం గూడూరు, చంద్రుగూడెం, గొల్లగూడెం, బొల్లేపల్లి, అయోధ్యపురం, గాజులగట్టు, పాసుగోడులో మహిళలు సంప్రదాయబద్ధంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గూడూరులో బోనాల ఏర్పాట్లను మాజీ సర్పంచ్ నునావత్ రమేశ్ చేశారు.

తొర్రూరు మండలం గుర్తూరులో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ జరిగింది. గ్రామంలోని అన్ని కుటుంబాల ప్రజలు బోనాలు నెత్తిన ఎత్తుకొని పసుపు, కుంకుమ, చీరలతో డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తులు నృత్యాలు చేస్తూ ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. మేకలు, గొర్రెలు, కోళ్లను బలిచ్చి మొక్కులు చెల్లించారు.

దంతాలపల్లి మండలం పెద్దముప్పారం, కుమ్మరి కుంట్ల, దొనకొండ, రేపోణి, గున్నెపల్లి గ్రామాల్లో బోనాల పండుగ ఘనంగా జరిగింది. మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని బోనాన్ని సమర్పించి మొక్కులు చెల్లించారు.

మరిపెడలో మహిళలు ఉదయం నుంచే బోనాలతో తరలివెళ్లి ముత్యాలమ్మకు బోనాలు చెల్లించారు. పాడి పంటలు బాగుండాలని కోరుతూ పూజలు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, ప్రసాదాలు అందించారు.

కురవి మండలం రాజోలు, బలపాల గ్రామాల్లో మహిళలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. బోనలు నెత్తిన ఎత్తుకొని ఆలయానికి వెళ్లి చెల్లించారు.

గూడూరు : బోనాలతో వెళ్తున్న మహిళలు

కేసముద్రం: కేసముద్రం స్టేషన్‌లో బోనాలతో మహిళలు

మరిపెడ: బోనాలతో ముత్యాలమ్మ ఆలయానికి వెళ్తూ..

మహబూబాబాద్ రూరల్: బోనాలతో మహిళలు

తొర్రూరు: గుర్తూరులో..

దంతాలపల్లి : కుమ్మరికుంట్లలో బోనాలతో మహిళలు

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

గూడూరు, ఆగస్టు 11: కుక్కల దాడిలో గొర్రెలు మృతిచెందిన ఘటన బొల్లెపల్లిలో శనివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన కొమురయ్య గొర్రెలు పెంచుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం గొర్రెలను మేతకు తోలుకెళ్లి రాత్రి ఇంటివద్ద ఉన్న పశువుల కొట్టంలో తోలి నిద్రించాడు. శనివారం అర్ధరాత్రి కుక్కలు గొర్రెలపై దాడి చేయగా వాటి అరుపులు విని వెంటనే లేచి చూశాడు. అప్పటికే నాలుగు గొర్రెలు చనిపోగా, ఆరు తీవ్రంగా గాయపడ్డాయి.

గొర్రెల వద్ద రోధిస్తున్న పెంపకందారు

ఫిట్స్‌తో రైతు మృతి

డోర్నకల్(కురవి), ఆగస్టు 11: ఫిట్స్‌తో ఓ రైతు మృతిచెందిన ఘటన ఆదివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన మలిశెట్టి బక్కయ్య (46) ఆదివారం తన వ్యవసాయ క్షేత్రం వద్ద అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య కుమారై, కుమారుడు ఉన్నారు.

'బాల వికాస' వైద్య శిబిరం

దంతాలపల్లి, ఆగస్టు 11: మండలంలో వేములపల్లి, రేపోణి గ్రామాల్లో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూర్‌కు చెందిన మెడికేర్ హాస్పిటల్ డాక్టర్లు 280 మందికి బీపీ, షుగర్ పరీక్షలతోపాటు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కిరణ్, కవిత, సందీప్, రాధాకృష్ణ, సుకన్య, శోభ, యాకలక్ష్మి, లక్ష్మీ, ఎల్లయ్య పాల్గొన్నారు.

దుర్గమ్మ గుడికి రూ.50వేల విరాళం

కేసముద్రం, ఆగస్టు 11: మండలంలోని బ్రహ్మంగారి తండాలో నిర్మిస్తున్న దుర్గమ్మగుడికి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్‌రావు దంపతులు రూ.50వేల విరాళం అందించారు. వారు అందించిన రూ.50వేలతో గుడి ప్రాంగణంలో బోరు వేయించి మోటర్ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బండారు దయాకర్, అల్లం గణేశ్, బాలునాయక్, బదావత్ సుమన్, గుగులోత్ వీరు, నరేష్, శ్రీను, బదావత్ వెంకన్న, సేవాలాల్, భీమా, మహేశ్, బోజ్య, భద్రు ఉన్నారు.

బోర్ మోటర్‌ను ప్రారంభిస్తున్న అల్లం నాగేశ్వరరావు

హిందువులపై దాడులను ఖండించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించాలని టీపీటీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకనటలో కోరారు. నియంతను గద్దె దించేందుకు ప్రభుత్వ మార్పు కోసం విద్యార్థులు చేపట్టిన నిరసనలు ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఆ ఉద్యమం అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్లి మారణ కాండకు పాల్పడుతున్నారని, మైనార్టీలను చంపటం సరికాదని తెలిపారు.

ఖబరస్తాన్‌లో విద్యుత్ సౌకర్యం

డోర్నకల్, ఆగస్టు 11: డోర్నకల్ పట్టణంలో కబరస్తాన్‌లో ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ సహకారంతో విద్యుత్ సౌకర్యం పనులను మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ఆదివారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ బోరగల్ల శరత్ బాబు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అజిత్‌మియా, మైనార్టీ నాయకులు ఖాదార్‌బాబా, సలీమ్, ఫరీద్ , కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్, కాలా సుశీల్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి ఘనంగా నిర్వహించాలి

చిన్నగూడూరు, ఆగస్టు 11: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు గునిగంటి మోహన్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో గౌడ సంఘ నాయకులతో కలిసి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వారోత్సవాలను గ్రామాల్లో గీత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. నాయకులు నర్సయ్య, వెంకన్న, శ్రీను, రవి, అనిల్, యాకూబ్, చంద్రయ్య ఉన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

కేసముద్రం, ఆగస్టు 11: మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బీ (110) శతాధిక వృద్ధురాలు శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. ఆయన కుమారుడు మౌలానాను ఆదివారం న్యూడెమోక్రసీ నాయకులు పరామర్శించారు. మృతదేహంపై ఆ పార్టీ నాయకులు పాయం చంద్రన్న, కన్మంతరెడ్డి భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, కట్టయ్య, కందాల రంగన్నలు పూల మాలలు ఉంచి నివాళులు అర్పించారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : అనారోగ్యంతో మాజీ సర్పంచ్ సర్పంచ్ మృతిచెందిన ఘటన మండల శివారులో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల శివారులోని ఈదులపూసల్లికి చెందిన మాజీ సర్పంచ్ కూర్మ మురళీధర్(66) లివర్ సమస్యతో బాధపడుతూ వరంగల్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం హాస్పిటల్‌లోనే మృతిచెందినట్లు తెలిపారు.

మరిపెడ సీఐగా రాజ్‌కుమార్ గౌడ్

మరిపెడ, ఆగస్టు 11: మరిపెడ కొత్త సీఐగా రాజ్‌కుమార్ ఆదివారం విధుల్లో చేరారు. స్థానిక సీఐ హతీరాం బదిలీపై వెళ్లగా ఐజీ ఆఫీస్ నుంచి మరిపెడ సీఐగా వచ్చిన రాజ్‌కుమార్‌ను ఎస్సైలు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

జర్నలిస్టు యోగికి నివాళి

మరిపెడ/నెల్లికుదురు, ఆగస్టు 11: ఆత్మహత్య చేసుకున్న తొలి వెలుగు చానల్ వరంగల్ కరస్పాండెంట్ యోగి, కూతురు ఆధ్యకు జర్నలిస్టులు ఆదివారం నివాళులు అర్పించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, నాయకులు వెన్నాకుల శ్రీనివాస్, క్రాంతిరెడ్డి, మానేందర్, ఏల్యా, జర్నలిస్టులు బొడ్డు అశోక్, మద్ది వెంకటేశ్వర్లు, మస్కపురి కుమార స్వామి పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్‌గా నవీన్

తొర్రూరు, ఆగస్టు 11: భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం) జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్‌గా తొర్రూరు పట్టణానికి చెందిన నూకల నవీన్‌యాదవ్‌ను నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ తెలిపారు. జిల్లా కేంద్రంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేసినట్లు తెలిపారు. నవీన్‌యాదవ్ 2018 నుంచి ఏబీవీపీ కార్యకర్త, 2019లో బీజేపీలో చేరి బూత్ కమిటీ అధ్యక్షులుగా, బీజేవైఎం తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

పాకాలలో పర్యాటకుల సందడి

ఖానాపురం, ఆగస్టు 11: పాకాల సరస్సు మత్తడి పోస్తూ కనువిందు చేస్తుండడంతో అందాలను వీక్షించేందుకు ఆదివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. యువతీ యువకులు మత్తడిలో తడుస్తూ ఆడిపాడి సంతోషంగా గడిపారు. పాకాల తూము పైనుంచి అందాలను వీక్షించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-318996

Wanted Sr.Pastor & Asst Pastor

★ అన్రహ్పూరా సెంటెనరీ బాప్టిస్ట్ చర్చి, జనగాం మా చర్చి సంఘాన్ని ఆధ్యాత్మిక వృద్ధిలో, ఆరాధనలో మరియు సేవలో నడిపించడానికి మేము దయగల మరియు దూరదృష్టి గల రెవరెండ్ పాస్టర్ మరియు అసోసియేట్ పాస్టర్ కోరుతున్నాము. మరిన్ని వివరాల కోసం దయచేసి సెక్రటరీ మంగోలి సైలాస్ మరియు వైస్ ప్రెసిడెంట్ పగిడిపాటి నంద కిషోర్‌లను సంప్రదించండి: సెల్: 8523811853/9573170003

NTW-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మాదిగలకు న్యాయం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కోండ్ర ఎల్లయ్య

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కోండ్ర ఎల్లయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని కేటీఆర్ నగర్ కాలనీ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ దండోరా ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేస్తోందని, వాటి ఫలితంగా సుప్రీం కోర్ట్ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మాదిగలకు ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలన్నారు. పులి శ్రీను, సాంబయ్య, బాలక్రిష్ణ, రమేశ్, అరుణ పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11 : రాష్ట్రంలో పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం ఎన్నికల అభ్యర్థి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పద్మశాలీల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 50ఏండ్లు దాటిన చేనేత కార్మికుల పింఛన్ అందించాలని, నిరుపేద కుటుంబాలకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వెంకన్న, మల్యా, సుధాకర్, శ్రీనివాస్, హరి, సమ్మయ్య, కిషోర్ పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తా



గార్ల పాకాల ఏటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

గార్ల, ఆగస్టు 11: రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. ఆదివారం రాంపురం పాకాల ఏటి వద్ద ఏరు ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాకాల ఏరు వల్ల వానకాలం రాంపురం, మద్దివంచ గ్రామాలు తమ ప్రజలు ఇబ్బందులను వివరించారు. పాకాల ఏరు ప్రవాహం వల్ల ఎంతో మంది వాగులో కొట్టుకుని ప్రాణాలు కోల్పోయినట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎన్నో ఏళ్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కూనంనేని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బీ.విజయసారథి, సహాయ కార్యదర్శి అజయ్ సారథి, సీపీఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నర్సింహారావు, రాగం రమేశ్, మాగం లోకేశ్, భిక్షమ్మయ్య పాల్గొన్నారు.

అంజనాపురంలో అల్లూరి విగ్రహావిష్కరణ

అల్లూరి విగ్రహం ఆవిష్కరిస్తున్న మధు

గార్ల, ఆగస్టు 11: మండలంలోని అంజనాపురంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి మధు ఆదివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టి పేదలకు బాసటగా నిలిచారని తెలిపారు. అల్లూరి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, మండల కార్యదర్శి గుగులోత్ సక్రు, పీవైఎల్ కోలా లక్ష్మినారాయణ, గణేశ్, పాపయ్య, లింగన్న, మంగీలాల్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు అందిస్తున్న రవీందర్‌రెడ్డి

కేసముద్రం, ఆగస్టు 11: బాధితులకు మంజూరైన రూ.1.10లక్షల విలువైన రెండు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సింగిల్‌విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి ఆదివారం అందించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఈ చెక్కులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి, సిరికొండ ప్రశాంత్, బాధితులు జినుగు పద్మ, శంకరయ్య ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 11: మండలంలోని పలు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదివారం పరామర్శించారు. మండలంలోని జంగిలికొండకు చెందిన బోయిని వేణు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముడుపుగల్‌కు చెందిన సోమ రాంరెడ్డి అనారోగ్యానికి గురవగా ఎమ్మెల్యే వారి ఇంటి వెళ్లి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

గార్ల మండలంలో..

గార్ల: సూర్యతండా మాజీ ఉప సర్పంచ్ బానోత్ సురేశ్ తండ్రి సక్రం గుండెపోటుతో మృతిచెందగా, ఆదివారం దశదిన కర్మలకు కాంగ్రెస్ నాయకులు హాజరై, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు, కట్టా శ్రీనివాస్, రవి , భూక్యా నాగేశ్వరావు, రమేశ్ పాల్గొన్నారు.

ప్రకృతి పండుగ.. తీజ్

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్
- జిల్లా వ్యాప్తంగా సంబురంగా తీజ్

మహబూబాబాద్ రూరల్/ బయ్యారం/ చిన్నగూడూరు, ఆగస్టు 11 : బంజారలు తమ సంప్రదాయ పండుగ తీజ్‌ను ఆదివారం జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఘనంగా జరుపుకున్నారు. మహబూబాబాద్ శివారులో సోమ్లాతండా, పర్వతగిరి గ్రామాల్లో తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ దంపతులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలు ప్రత్యేకంగా జరుపుకునే ప్రకృతి పండుగ తీజ్ అన్నారు. బతుకమ్మ పండులా గిరిజన యువతులు, మహిళలు తొమ్మిది రోజులు తీజ్‌ను జరుపుకుంటారని, ఆతర్వాత గోధుమనారు బుట్టలను నీటిలో నిమజ్జనం చేస్తారని చెప్పారు. యూత్ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు. మహబూబాబాద్ మండలం శనిగపురం శివారు గుండ్లబోడు తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో తీజ్ పండుగ జరుపుకున్నారు. భోగ్ బండారో, మేరమాయాడీకి నైవేద్యం సమర్పించారు. సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ వెంకన్న, మోతీలాల్, సురేశ్, వినోద్, బాబురావు, లింగన్న, మంగీలాల్, భద్రు పాల్గొన్నారు. బయ్యారం మండలం కొత్తపేట, బయ్యారం, బాల్యతండా, సంత్రాలపోడ్ తండా, జగ్గుతండా, బంజరతండా, జగ్నతండా తీజ్ వేడుకలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. బయ్యారం మండల కేంద్రంలోని శ్రీనివాసనగర్‌లో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ ఉత్సవాల్లో చివరి రోజు తీజ్ బుట్టలను పుర వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. శ్రీనివాస నగర్ వేడుకల్లో టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లితోపాటు పలు గ్రామాల్లో ఆదివారం తీజ్ వేడుకలను బంజారాలు ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ నృత్యాలు చేశారు. ఉగ్గంపల్లిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరయ్యారు.

మహబూబాబాద్ రూరల్: సోమ్లాతండా తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు

చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో జరిగిన తీజ్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్